

రంజాన్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోమవారం పాతబస్తీలో మాజీ హోంమంత్రి మహమూద్ అలీని కలిసి.. పూలబొకె అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలతో సరదాగా గడిపారు.

ప్రశాంతంగా రంజాన్ : సీపీ ఆనంద్

సిటీబ్యూరో, మార్చి 31(నమస్తే తెలంగాణ): రంజాన్ సందర్భంగా సోమవారం మీరాలం దర్గావద్ద జరిగిన వేడుకల్లో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం దర్గా వద్ద బందోబస్తును పర్యవేక్షించారు. రంజాన్ మాసం మొత్తం సిటీలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశామని, దీంతో రంజాన్ మాసం ప్రశాంతంగా ముగిసిందని ఆయన తెలిపారు. పండుగ షాపింగ్ కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని, అలాగే ప్రార్థనల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రశాంతంగా జరిగేట్లు చేశామని సీపీ తెలిపారు. అనంతరం రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, సౌత్‌జోన్ డీసీపీ స్నేహామెహ్రా పాల్గొన్నారు.

స్టాక్ ట్రేడింగ్ పేరుతో మోసం.. ఒకరు అరెస్ట్

సిటీబ్యూరో, మార్చ్ 31(నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ పేరుతో మోసం చేసిన గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌కు చెందిన వ్యాస్‌రిత్విక్ స్మితల్‌కుమార్ అనే వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు తండ్రీ కూతుళ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ నుంచి ప్రతినిధులుగా తమను వేర్వేరుగా సంప్రదించిన కొందరు స్టాక్ మార్కెట్‌లో బ్లాక్ ట్రేడింగ్‌తో రోజువారీ అత్యధిక లాభాలు చూపిస్తామంటూ నమ్మించారు. ఈక్రమంలో శివంగి సర్ద, గౌతమ్‌దుగ్గడ్ అనే ఇద్దరు స్కామర్స్ ఒక యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వాట్సప్ గ్రూపులో జాయిన్ అయి థర్డ్‌పార్టీ అకౌంట్‌లోకి పెట్టుబడులు పెట్టాలని సూచించారని బాధితులు తెలిపారు. దీంతో రూ. 9,56,000 డిపాజిట్ చేసిన తర్వాత మోతీలాల్ ఓస్వాల్ హైదరాబాద్ బ్రాంచ్‌లో ఎంక్వైరీ చేస్తే నిందితులు ఇచ్చిన యాప్ నకిలీదని తెల్సిందని బాధితులు చెప్పారు. తాజాగా స్కామర్స్ తమ పెట్టుబడులను ఐపీఓలో, బ్లాక్ ట్రేడింగ్‌లో పెట్టామని మరిన్ని పెట్టుబడులు పెట్టాలని డిమాండ్ చేయడంతో వారిపై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ కేసును దర్యాప్తు చేసిన పోలీసులు వ్యాస్‌రిత్విక్‌స్మితల్‌కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపారు.

డిజిటల్ అరెస్ట్ కేసులో మహిళ అరెస్ట్

సిటీబ్యూరో, మార్చ్ 31(నమస్తే తెలంగాణ): డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం చేసి డబ్బులు కొట్టేసిన కేసులో ఓ మహిళను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 25న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయగా.. సోమవారం ప్రధాన నిందితురాలు కొంపల్లిలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కొత్తపల్లి రితికను అరెస్ట్ చేశారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ముంబైలోని కుర్ల పోలీస్‌స్టేషన్ నుంచి హెడ్‌కానిస్టేబుల్‌గా మాట్లాడుతున్నానంటూ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని మోసం చేసి రూ.3.57లక్షలు కొట్టేసిన గుంటూరుకు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు.. తాజాగా రితికను అరెస్ట్ చేసి.. ఆమె వద్ద నుంచి చెక్‌బుక్స్, మూడు పాస్‌బుక్స్ స్వాధీనం చేసుకున్నారు.

సైబర్ మోసం.. మనశ్శాంతి దూరం

- ఆన్‌లైన్ మాయగాళ్ల వలలో పడి బాధితుల ఇళ్లల్లో కలహాలు
- మానసిక ఒత్తిడితో ఆసుపత్రి పాలు..
- ఫిర్యాదు ఆలస్యమైతే సొమ్ము రికవరీ కష్టమే: పోలీసులు
- వెంటనే టోల్‌ఫ్రీ నం:1930కి కాల్ చేయాలి

సిటీబ్యూరో, మార్చి 31 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో సలహాలిచ్చి రెట్టింపు లాభాలిస్తామంటూ ఆశ పెట్టి లక్షల రూపాయల్లో పెట్టుబడులు పెట్టించి చివరకు టోపీ పెట్టేస్తున్నారు. పార్ట్‌టైమ్ జాబ్ ఇస్తామంటూ గూగుల్‌లో అభిప్రాయాలు రాయాలంటూ చార్జీల పేరుతో వసూలు చేసి ఆ తర్వాత చేతులెత్తేస్తున్నారు. బంగారం ధర పెరుగుతున్న సమయంలో తక్కువ ధరకే ఇస్తామంటూ నమ్మించి లక్షల్లో మహిళలను దోచేస్తున్నారు. ఇలా ఆన్‌లైన్ మాయగాళ్ల వలలో పడి మోసపోతున్న బాధితుల సంఖ్య హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతోంది. అయితే తమ బాధలు పోలీసులకు చెప్పుకోలేక.. ఇంట్లో బయటపెట్టలేక సతమతమవుతూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఆ తర్వాత దవాఖాన పాలవడమో.. లేక తనువు చాలించడమో జరుగుతోంది. సిటీలో ఈ మధ్యకాలంలో జరిగిన చాలా కేసుల్లో ఇదే పరిస్థితి వెలుగుచూస్తోంది.

మచ్చుకు కొన్ని కేసులిలా..

హైదరాబాద్ నగరానికి చెందిన ఓ మహిళ ఆన్‌లైన్‌లో తనను సంప్రదించిన వ్యక్తిని నమ్మి మోసపోయింది. బంగారం విషయంలో ఆన్‌లైన్‌లో సెర్చ్ చేయడాన్ని గమనించిన సైబర్‌మోసగాడు ఆమెను సంప్రదించి తక్కువ ధరకే బంగారం విక్రయిస్తామని, మొదట ఇచ్చినట్లే ఇచ్చి ఆ తర్వాత లక్షలు పెట్టుబడి పెట్టించి ముఖం చాటేయడంతో ఆమె తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణించింది.

– ఉన్నత హోదాలో రిటైరయిన హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయారు. తనకు ట్రేడింగ్‌లో సలహాలిచ్చి రెట్టింపు లాభాలు వచ్చేలా చేస్తామని, అందుకు టెలిగ్రామ్ గ్రూపులో జాయిన్ చేసి ఆ తర్వాత మొదట లాభాలిచ్చినట్లే ఇచ్చారు. దీంతో అతను రూ.82లక్షలు పెట్టుబడి పెట్టాడు. సైబర్ నేరగాళ్ల నుంచి స్పందన లేకపోవడంతో అతను తీవ్ర ఒత్తిడికి గురై అధిక రక్తపోటుతో వైద్యశాలలో చేరాడు. ఇప్పటికీ అతని డబ్బులు రికవరీ కాలేదు.

– ఆన్‌లైన్ టాస్క్ ద్వారా నెలకు రూ.30వేలు సంపాదించి తన భర్తను ఆశ్చర్యపర్యాలనుకుంది ఓ గృహిణి. హైదరాబాద్‌లో ఉన్నత వర్గాలు ఎక్కువగా ఉండే ఓ ప్రాంతానికి చెందిన విద్యావంతురాలైన ఆమె అందినచోటల్లా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టింది. తన దగ్గరున్న బంగారం కూడా తాకట్టుపెట్టి మరీ డబ్బులు చెల్లించింది. అయితే తీరా సైబర్ కేటుగాళ్లు ఆమెకు చేయివ్వడంతో తన భర్తకు తెలిస్తే గొడవ అవుతుందని భావించి భర్త పైనే వేధిస్తున్నాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తీరా కౌన్సెలింగ్‌లో ఆన్‌లైన్ మోసానికి సంబంధించిన విషయం బయటపడడంతో పోలీసులు ఆశ్చర్యపోయారు. ఇద్దరు భార్యాభర్తలకు సర్దిచెప్పి సైబర్ నేరగాళ్లపై కేసు నమోదు చేసి వారిని ఇంటికి పంపించేశారు.

– పార్ట్‌టైమ్ జాబ్‌ల పేరుతో నగరానికి చెందిన ఒక యువకుడు ఆన్‌లైన్ చార్జిలు కట్టాడు. ఫేక్ లెటర్లు, ఐడీ కార్డులు వచ్చిన తర్వాత నమ్మి ఆన్‌లైన్ జాబ్ వచ్చిందంటూ సంబురపడిపోయాడు. మూడు నెలలైనా డబ్బులు రాకపోవడంతో తనకు కాల్ చేసిన వ్యక్తులను సంప్రదించాడు. కానీ వారు స్పందించకపోవడంతో మానసిక ఒత్తిడికి గురై ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. దీంతో ఇంట్లోవారు పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారి దర్యాప్తులో ఈ తతంగం వెలుగుచూసింది. ఇప్పటివరకు యువకుడి జాడ దొరకలేదని పోలీసులు చెబుతున్నారు.

వారానికి 10 కేసులు..

ఆర్థికనేరాలు, సైబర్ మోసాల్లో అధిక శాతం హైదరాబాద్ నగరానికి చెందిన ప్రజలు మోసపోతున్నారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారానికి పదికేసులు ఇలాంటివే నమోదవుతున్నాయి. ఇలాంటి ఫిర్యాదులు వెలుగు చూసినవి తక్కువేనని, పోలీసులకు చెబితే ఏమవుతుందోనని చాలామంది తమ వరకు రావడం లేదంటూ సైబర్ పోలీసులు చెబుతున్నారు. బాధితుల్లో సంపన్నులు, మధ్యతరగతి, విశ్రాంత ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని, ఆకర్షణీయమైన ప్రకటనలు, సైబర్‌నేరగాళ్ల మాయమాటలు నమ్మి తమ పరిధి దాటి పెట్టుబడులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కేసుల్లో సున్నిత మనస్కులు కఠిన నిర్ణయాలు తీసుకుంటే, మరికొందరు మానసిక ఒత్తిడితో ఆసుపత్రి పాలవుతున్నారు.

తక్షణమే స్పందించని బాధితులు..

సైబర్ మోసాల్లో బాధితుల నుంచి తక్షణ స్పందన కరువవుతున్నదని సైబర్ పోలీసులు చెప్పారు. తాము మోసపోయామని గ్రహించిన వెంటనే తమను సంప్రదించకుండా అనవసరంగా ఆలస్యం చేస్తూ మానసిక ప్రశాంతత కోల్పోయి కుటుంబాల్లో కలహాలు పెంచుకుంటున్నారని వారు విశ్లేషించారు. ముఖ్యంగా ఈ కేసుల్లో మహిళలు, విశ్రాంత ఉద్యోగులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని గుర్తించారు. మోసం జరగగానే ఫిర్యాదు చేస్తే నగదు రిఫండ్ సులువవుతుందని, ఆలస్యమైతే రికవరీ చాలా కష్టమవుతుందని చెప్పారు. ఆలస్యం చేయడం వల్ల నిందితులు ఆ సొమ్మంతా వేర్వేరు దేశాల్లో ఉన్న ఖాతాల్లోకి మళ్లిస్తున్నారని, క్రిప్టోగా మారి విదేశాలకు తరలించాక రికవరీ అసాధ్యమని పేర్కొన్నారు. బాధితులు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కి కానీ, రూ.లక్షన్నరలోపు నష్టపోతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో, అంతకుమించితే సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రాజేందర్ పటేల్ గౌడ్, తదితరులు

ప్రభుత్వం ఉద్యోగులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

కాచిగూడ, మార్చి 31: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాలపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే శ్వేత పత్రాన్ని విడుదల చేసి నిజాయితీని నిరూపించుకోవాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం చాదర్ ఘాట్ సర్కిల్లో రాష్ట్ర నాయకులతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి గాల్లోకి వదిలిపెట్టడంతో వేలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల స్కాలర్ షిప్‌లను రూ.20 వేల వరకు పెంచాలని, విద్యార్థులకు ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, ముత్యాలరావు, ప్రశాంత్ నిమ్కర్, సత్యపాల్ సింగ్, భాస్కర్, ప్రదీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాహిత్య పురస్కారాల ప్రదానం

రవీంద్రభారతి, మార్చి31 తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త నిర్వహణలో డాక్టర్ కపిలవాయి లింగమూర్తి 97వ జయంతి సందర్భంగా పురస్కారాల ప్రదానోత్సవం సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా ఆచార్య సాగి కమలాకరశర్మ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, డా.నామోజు బాలాచారి, రాజేందర్‌రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా.కొల్లోజు కనకాచారి, వనపట్ల సుబ్బయ్య, వల్లభాపురం జనార్దన్ సాహిత్య పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కపిలవాయి అశోక్‌బాబు, డా.కె.కృష్ణమూర్తి, దిలీపాచారి తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారం కోసమే జేఏసీ ఏర్పాటు

జేఏసీ సమన్వయకర్త డాక్టర్ విశారదన్ మహరాజ్

చిక్కడపల్లి, మార్చి 31: బహుజనుల రాజ్యాధికారం కోసమే జేఏసీని ఏర్పాటు చేస్తున్నట్టు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ సమన్వయకర్త డాక్టర్ విశారదన్ తెలిపారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 93% ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారమే లక్ష్యంగా ఈ జేఏసీ పనిచేస్తుందని స్పష్టంచేశారు. ప్రొఫెసర్ రామయ్య యాదవ్ మాట్లాడుతూ.. బహుజనుల రాజ్యాధికారం సాధ్యమయ్యేంత వరకు కలిసికట్టుగా పనిచేద్దామని కోరారు. అప్పటి వరకు ఈ జేఏసీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవి, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలి, జస్టిస్ ఈశ్వరయ్య, దాసోజు లలిత, అశోక్, రాంబాబునాయక్, విఠల్, తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, వినోద్‌యాదవ్, హరీశ్‌గౌడ్, అబ్దుల్ రెహమాన్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మారలేదు..

మెహదీపట్నం, మార్చి 31 : జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మారలేదు.. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను దక్షిణ తూర్పు మండల టాస్క్ ఫోర్స్ పోలీసుల సహకారంతో హుమాయున్ నగర్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మల్లేపల్లి బడే మసీదు సమీపంలో నివసించే షేక్ సద్దాం హుస్సేన్ అలియాస్ సద్దాం (32) కార్పెంటర్. గత ఏడాది నారాయణగూడ పోలీస్ స్టేషన్ నుంచి జైలుకు వెళ్లిన ఇతను బెయిల్ పై వచ్చాక దొంగతనాలకు పాల్పడుతూ వస్తున్నాడు. మార్చి 25న ఓ మహిళ మెహిదీపట్నం బస్ స్టాప్‌లో బస్సు ఎక్కుతుండగా ఆమె మెడలోని గొలుసును అపహరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితుడు సద్దాంను సోమవారం సాయంత్రం మల్లేపల్లి క్రాస్ రోడ్ లో పట్టుకున్నారు. అతడి నుంచి రెండు తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసి, అతడిని రిమాండ్‌కు తరలించారు.

వేరు వేరు రోడ్డు ప్రమాదాలు.. ముగ్గురు మృతి

బైక్ అదుపుతప్పి కిందపడి ఒకరు..

కీసర, మార్చి 31 : బైక్ అదుపుతప్పి కిందపడిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందిగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన రాకేశ్.. శామీర్‌పేట్‌లోని లియోనియోలో క్యాటరింగ్‌లో పనిచేస్తున్నాడు. సోమవారం తన స్నేహితుడు హేమంత్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై కీసరకు పని నిమిత్తం వెళ్లాడు. తిరిగి శామీర్‌పేట్‌కు వెళ్తుండగా కీసర ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనం ఒక్కసారిగా అదుపు తప్పి కింద పడిపోయారు. తీవ్ర గాయాలతో రాకేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. హేమంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108లో దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బస్సును ఓవర్‌టేక్ చేయబోయి బైక్‌ను ఢీకొని..

మల్లాపూర్, మార్చి 31 : బస్సును ఓవర్ టేక్‌చేసే క్రమంలో అతివేగంతో ఉన్న కారు బైక్‌ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చర్లపల్లిలో నివాసముంటున్న కొండిపాటి పుల్లారావు(32), భార్య మల్లేశ్వరి, కుమారులు రుత్విక్, రాజేశ్‌లతో కలిసి అశోక్‌ననగర్ నుంచి చర్లపల్లికి బైక్(ఏపీ09ఎఎన్1691)పై వెళ్తున్నాడు. మార్గ మధ్యలో స్క్రాప్ షాప్ వద్దకు రాగానే చర్లపల్లి నుంచి అశోక్‌నగర్‌కు వెళ్తున్న కారు (టీఎస్ 07యూహెచ్ 6562) అతివేగంగా వస్తూ ముందు వెళ్తున్న బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో పుల్లారావు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో పుల్లారావు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య, ఇద్దరు కుమారులు తీవ్రంగా గాయపడి గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. మృతుని సోదరుడి ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ రవికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు..

మేడ్చల్, మార్చి 31 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం...మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పారిశ్రామిక వాడలో పనిచేసే కార్మికులు కృష్ణ కుమార్(19), రోహిత్ కుమార్, బిజయ్ కుమార్‌లు కలిసి అర్ధరాత్రి చెక్‌పోస్ట్–కిష్టాపూర్ రోడ్డులోని గణేశ్ ధర్మకాంట సమీపంలో రోడ్డుపై నడచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం కృష్ణ కుమార్‌ను ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన అతను అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ గౌతమ్

అర్హులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 31 : రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పిస్తామని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాద్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా అవగాహన కల్పిస్తామని, జీహెచ్ఎంసీ పరిధిలో వార్డుల వారీగా ప్రజాపాలన కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 మంది కిపైగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని, మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు. గ్రామాల్లో రాజీవ్ యువవికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునేలా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కూకట్ పల్లి తాహసీల్దార్ స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్‌లో వ్యక్తి హత్య

ఎల్బీనగర్, మార్చి 31 : కర్మన్‌ఘాట్‌లో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కర్మన్‌ఘాట్‌లోని జానకి ఎన్‌క్లేవ్‌లో బచ్చు వెంకటేశ్వర్లు (47) నివాసం ఉంటూ డైలీ ఫైనాన్స్ చేస్తుంటాడు. ఇతను అందులోనే ఓ మహిళతో సహజీవనం చేస్తున్నాడు. ఆమెకు కుమారుడు పవన్ , కూతురు ఉన్నారు. పవన్ ఫొటో గ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. కాగా.. వెంకటేశ్వర్లు ప్రతి రోజూ మహిళను, ఆమె కొడుకు, కూతురిని అసభ్యకరమైన పదాలతో తిట్టేవాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి వెంకటేశ్వర్లు.. ఆ మహిళ, ఆమె కొడుకుతో గొడవ పడ్డాడు. దాదాపు రాత్రి 12:40 గంటలకు వెంకటేశ్వర్లుపై పవన్ కత్తితో దాడిచేశాడు. వెంకటేశ్వర్లు వెంటనే పోలీసులకు ఫోన్ చేసి.. పవన్ తనను కొడుతున్నాడని చెప్పాడు. పోలీసులు అక్కడికి వెళ్లేసరికి పవన్ పారిపోయాడు. పోలీసులు గాయపడిన వెంకటేశ్వర్లను 108లో ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే అతను చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మారలేదు..

మెహదీపట్నం, మార్చి 31 : జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మారలేదు.. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను దక్షిణ తూర్పు మండల టాస్క్ ఫోర్స్ పోలీసుల సహకారంతో హుమాయున్ నగర్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మల్లేపల్లి బడే మసీదు సమీపంలో నివసించే షేక్ సద్దాం హుస్సేన్ అలియాస్ సద్దాం (32) కార్పెంటర్. గత ఏడాది నారాయణగూడ పోలీస్ స్టేషన్ నుంచి జైలుకు వెళ్లిన ఇతను బెయిల్ పై వచ్చాక దొంగతనాలకు పాల్పడుతూ వస్తున్నాడు. మార్చి 25న ఓ మహిళ మెహిదీపట్నం బస్ స్టాప్‌లో బస్సు ఎక్కుతుండగా ఆమె మెడలోని గొలుసును అపహరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితుడు సద్దాంను సోమవారం సాయంత్రం మల్లేపల్లి క్రాస్ రోడ్ లో పట్టుకున్నారు. అతడి నుంచి రెండు తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసి, అతడిని రిమాండ్‌కు తరలించారు.

ఓఆర్ఆర్‌పై టోల్ మోత

(మొదటిపేజీ తరువాయి)

పాసుల ధరలు కూడా మారనున్నాయి.

మారిన కొత్త చార్జీలు (కి.మీ) చొప్పున

కారు	రూ.2.44
మినీ బస్	రూ.3.94
బస్, ట్రక్కు	రూ.7.00
కమర్షియల్ ట్రక్కు	రూ. 9.01
భారీ, నిర్మాణ వాహనాలు (12 టైర్స్)	రూ. 12.96
14 టైర్స్ పైబడి ఉండే వాహనాలు	రూ. 15.78

సీతారాముల కల్యాణానికి శ్రీరామ నామ తలంబ్రాలు

కొండాపూర్, మార్చి 31 : శ్రీరాముని పై ఉన్న భక్తిని వినూత్న రీతిలో వ్యక్తం చేసింది ఓ భక్తురాలు. చందానగర్ సురక్ష ఎన్‌క్లేవ్ లో నివాసముండే విష్ణు వందన శ్రీ రాముని పై భక్తిని చాటుతూ 2016 నుంచి బియ్యం గింజల పై రామనామం లిఖిస్తూ వాటిని రాములోరి కల్యాణంలో తలంబ్రాలుగా పలు ఆలయాలకు అందజేస్తుంది. తన భక్తిని చాటుతూ నేటి వరకు 10,75000ల బియ్యపు గింజలపై రామ నామాన్ని లిఖించినట్లు తెలిపింది. కాగా ఈ సంవత్సరంలో 1,75000ల గింజలపై రామ నామాన్ని రాసి 60 ఆలయాలకు చేర వేసినట్లు తెలిపింది. తలంబ్రాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని ఆలయాల్లో ఏప్రిల్ 6న జరగనున్న సీతారాముల కల్యాణ మహోత్సవంలో వాడుతుండడం సంతోషంగా ఉందన్నారు.

రామ నామం లికించిన తలంబ్రాలు .. బియ్యం గింజల పై రామనామం రాస్తున్న భక్తురాలు విష్ణు వందన

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

OLD